

2లో

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ను పరిశీలించిన కందుల రామిరెడ్డి


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జులై : 25 గురువారం సంపుటి : 28 సంచిక : 177


# అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దు చేయండి

### - కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి ని కోరిన ఎంపీ మాగుంట



అగ్ని న్యూస్, ఒంగోలు: అదనపు పొగాకు ఉత్పత్తులపై పెనాల్టీ రద్దు చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు.బుధవారం డిల్లీలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కేంద్ర వాణిధ్య శాఖా మంత్రి, పీయూష్ గోయల్ ని పార్లమెంటు భవనంలో కలిసి పలు విషయాలు చర్చించారు.అలాగే టి.డి.పి. పార్లమెంటరీ పార్టీ నాయకులు, నరసరావుపేట యం.పి., లావు శ్రీకృష్ణదేవరాయలు తో, బీ.జె.పి. రాష్ట్ర అధ్యక్షురాలు,రాజమండ్రి యం.పి. దగ్గుబాటి పురందేశ్వరితో కలసి అదనపు పొగాకు పై పెనాల్టీ రద్దు గురించి మాట్లాడారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా వాతావరణ పరిస్థితులుబాగా అనుకూలించడంతో పొగాకు పంట ఉత్పత్తి అధికంగా జరిగినదని, గతంలో కూడా కేంద్రం పోగాకుపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేసిందని, ఈ ఏడాదికూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు రైతులు అదనంగా పండించిన పొగాకు పంటపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. దానిపై కేంద్ర మంత్రి వెంటనే స్పందించి పెనాల్టీ రద్దువిషయమై ఈ రోజే అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలియజేశారని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# మంత్రి గొట్టిపాటి రవిని కలిసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అమరావతి సచివాలయంలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కలిసి వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే తగు చర్యలు తీసుకొని ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

## గిద్దలూరులో వైఎస్ఆర్సీపీ

# క్యాడర్ చేజారి పోతుందా..!



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణం లో వైఎస్ఆర్సీపీ నాయకులు 2024 ఎన్నికల వరకు వైఎస్ఆర్సీపీ గెలుపు కోసం శాయశక్తులా పోరాడారు. వైఎస్ఆర్సీపీ అధికారం కోల్పోయిన తరువాత కూడా నాయకులు పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. కానీ ఇటీవల కాలంలో కొందరి నాయకుల పై దాడి జరిగిన తర్వాత కొంతమంది నాయకులకు ఎప్పుడు ఏం జరుగుతుందో అని అర్థం కాక ఆలోచన లో ఉన్నారు.తెలుగుదేశం పార్టీలోకి పోలేక వైఎస్సార్సీ పీ పార్టీలో ఉంటే మాకు కూడా ఏమైనా

2లో

# నీటి కోసం పడిగాపులు కాస్తున్న జనం



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు, తాళ్లపల్లె గ్రామాల్లో నీటి సమస్య తాండవిస్తుంది. వర్షాలు కురుస్తున్న నీటి సమస్య కు పరిష్కారం దొరకడం లేదు. మండల పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంట డంతో త్రాగు, వాడుక నీటికోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుండ్లమోటు నుండి వచ్చే

2లో

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ను పరిశీలించిన కందుల రామిరెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణానికి సరఫరా అయ్యే త్రిపురాంతకం మండలం దూపాడులోని నీటి నిల్వ చెరువును బుధవారం తెదేపా నేత కందుల రామిరెడ్డి పరిశీలించారు. స్టోరేజ్ ట్యాంక్ పూర్తి స్థాయిలో నిండేలా విద్యుత్ అంతరాయం కలిగినా జనరేటర్ల సాయంతోనైనా నిరంతరం పంపింగ్ చేయాలని కందుల రామిరెడ్డి అధికారులకు సూచించారు. ఈయన వెంట టీడీపీ నాయకులు మొద్దు వెంకటరెడ్డి, బొగ్గు శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గిద్దలూరులో వైఎస్ఆర్సీపీ క్యాడర్ చేజారి పోతుందా..!

**మొదటి పేజీ తరువాయి**

ఇబ్బందులు కలుగుతాయి అని కొంతమంది నాయకులు ఆలోచించుకొని ముందుగానే భారతీయ జనతా పార్టీలోకి, మరి కొంతమంది నాయకులు జనసేన పార్టీలోకి వలసలు పోతున్నారని సమాచారం.అందుకు తగ్గట్టుగానే ఇటీవల వైఎస్ఆర్సిపి నాయకులు, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డిని కలవడం గిద్దలూరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. గిద్దలూరు పట్టణంలో వైఎస్ఆర్ సీపీ క్యాడర్ పూర్తిగా కనుమరుగు అవుతుందేమోనని చర్చ జరుగుతుంది. ముందు ముందు ఏమి జరుగుతుందో చూద్దాం.

## నీటి కోసం పడిగాపులు కాస్తున్న జనం

**మొదటి పేజీ తరువాయి**

నీటి కోసం ఎదురు చూపులతో ఉన్న ప్రజలు కనీసం ఒక్కసారైనా వాగు పారితే భూగర్భ జలాలు పెరుగుతాయన్న ఆశలు ప్రజల్లో ఉన్నాయి. గుండ్లమోటు నీళ్లు కొంత మేర రావడంతో నీటి ప్రవాహం చూడటానికి వచ్చిన గిద్దలూరు మండలం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మార్తాల సుబ్బారెడ్డి,ముండ్లపాడు ఉప సర్పంచ్ కడియం శేషగిరి, సయ్యద్ భాష (లారీ ),అరిగేల వీర నారాయణ,చిలకల ప్రతాప్ రెడ్డి, శ్రీపతి అల్లూరయ్య, గ్రామ రైతులు ఉన్నారు.



## అర్బన్ కాలనీకి సిమెంట్ రోడ్డు వేయాలని వినతి

అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక అర్బన్ కాలనీ పవర్ సబ్ స్టేషన్ రోడ్ కాలనీ లోపల రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని కాలని వాసులు వాపోతున్నారు. పూర్తిగా నీళ్లమయమై ఉన్నాయని ప్రజలు నడవడానికి, చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉండడంతో పాటు మోటర్ సైకిల్స్ పై నడవడం ఈ రోడ్లలో చాలా కష్టముగా ఉందని తెలిపారు. మోటర్ సైకిల్స్ అయితే పవర్ సబ్ స్టేషన్ ఎదురుగా గాని బురదలేని దగ్గర రాత్రిపూట పెట్టుకోవలసి వస్తుందని కావున అర్బన్ కాలనీ వాసుల మొర ఆలకించి కాలనీకి సిమెంట్ రోడ్లు మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## త్రాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు



అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని చోళవీడు పంచాయతీ అక్కపల్లి గ్రామం లో త్రాగునీటి కొరకు ప్రజలు రోడ్డెక్కారు. మూడు నెలలుగా నీటి సమస్య ఏర్పడిందని అధికారులు, పాలకులకు చెప్పినా పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్య తీర్చకపోతే ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలిపారు. ఇదే సమస్య జేపి చెరువులో కూడా ఉందని అక్కడ ప్రజలు సంబంధిత అధికారులను నిలదీయడం జరిగిందని ఆ గ్రామ ప్రజలు కూడా తెలిపారు.

## నరసాపురం ఎంపీడీవో వెంకట రమణకు నివాళులు అర్పించిన ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగులు



అగ్ని న్యూస్, మార్కాపురం: నరసాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండవ వెంకట రమణ ఆకస్మిక అదృశ్యం, మరణం (ఆత్మహత్య) మార్కాపురం మండల పరిషత్తు ఉద్యోగులు ను తీవ్రంగా కలిచివేసింది అని మార్కాపురంయం పి డి ఓ తోట చందన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి వెంకట రమణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఎంపిడిఓ కుటుంబానికి మార్కాపురం మండల పరిషత్ తరుపున ప్రగాఢ సానుభూతిని చందన తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వంశీ,రమణా రెడ్డి, ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది, యం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, డిఎల్‌డిఓ కార్యాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఆధార్ స్పెషల్ ప్రోగ్రాం ను సందర్శించిన డిఎల్డిఓ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: డివిజనల్ ఆఫీసర్ (డి ఎల్ డి ఓ) సాయికుమార్ బుధ వారం త్రిపురాంతకం మండలం ముడివేముల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపును పరిశీలించి సూచనలు చేసారు. అలాగే మార్కాపురం మండలం లో ఏర్పాటు చేసిన ఆధార్ స్పెషల్ కార్యక్రమాన్ని ఆయన విజిట్ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పలువురు విద్యార్థులకు ఆధార్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దారవీడు మండల సమస్యలు పరిష్కరించండి

### - బిజెవైయం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జివి రెడ్డి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని అన్ని గ్రామాలలో వర్షాకాలం ప్రారంభం అవడంతో వివిధ గ్రామాలలో పారిశుధ్యం సరిగా లేకపోవడం వలన దోమల బెడద తో పాటు వివిధ రకాల అంటువ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కావున అన్ని గ్రామాల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని రోగాల బారిన పడకుండా చూడాలని పెద్దారవీడు ఎంపీడీవో రాజ్ కుమార్ కు బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవీ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఎంపీడీవో రాజ్ కుమార్ సానుకూలంగా స్పందించి సంబంధిత గ్రామ అధికారులతో మాట్లాడి ఆదేశించి చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. మండలం లోని గ్రామాలలో కోతులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వారి దృష్టికి కి తీసుకెళ్లగా వారు దానికి సానుకూలంగా స్పందించి సంబంధించిన కార్యాచరణ రూపొందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కన్వీనర్ ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా పెద్దారవీడు మండలం అధ్యక్షులు బత్తుల పాలంకయ్య, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శాఖా గ్రంథాలయంలో మహనీయులకు నివాళులు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: గ్రంథాలయ పితామహుడు, గ్రంథాలయ ఉద్యమ నేత,గ్రంథాలయ సర్వస్వం అనే పత్రిక నిర్వాహకులు స్వర్గీయ అయ్యంకి వెంకటరమణయ్య 134 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి, నవ యుగ కవి చక్రవర్తి స్వర్గీయ గుర్రం జాషువా వర్ధంతి కలిపి ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఓ ఆంజనేయులు, ఏ ఏ పి టి డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర పాఠశాల స్కూల్ విద్యార్థులు ఎస్టీ స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన అందరికీ గ్రంధపాలకురాలు కే ఝాన్సీ ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగస్తులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాభివృద్ధి

### - గ్రామస్థాయి ఉద్యోగులతో సమీక్షా సమావేశంలో జవ్వాజి





అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామం లో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులతో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి గ్రామస్థాయి సమీక్ష సమావేశం దరిమడుగు గ్రామంలోని సామాజిక భవనం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రామానుజుల రెడ్డి మాట్లాడుతూ అందరు ఉద్యోగస్తులు సమన్వయంతో పనిచేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో గ్రామ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజా పాలనలో మనం ఉన్నామని ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా అందించే బాధ్యత మీ అందరిపై ఉందని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గత ప్రభుత్వంలో గ్రామంలో ఎన్ని సీసీ రోడ్లు మంజూరయ్యాయి, వాటి పురోగతి ఎంతవరకు ఉంది, సిమెంట్ రోడ్లు లేని బజార్లు, ఎన్ని కిలోమీటర్ల వరకు ఉన్నాయో నివేదిక ఇవ్వమని కోరడం జరిగింది. గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడుతూ గ్రామానికి ఎన్ని హౌస్ సైట్స్ శాంక్షన్ అయినాయి, వాటి పురోగతి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాల పురోగతిని విద్యార్థుల అభ్యాసన అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని కోరారు. వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ తో మాట్లాడుతూ గ్రామంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల గురించి వాకబు చేశారు. నిజమైన పేదవారికి పెన్షన్లు మంజూరు చేయాలని, సరైన ధ్రువపత్రాలు లేని పెన్షన్లను రద్దు చేసి వాటి స్థానంలో నిజమైన అర్హులకి పెన్షన్లు మంజూరు చేద్దామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో మాట్లాడుతూ.. గ్రామంలో దోమల బెడద లేకుండా చూడాలని, నిల్వ ఉన్న నీటి తొట్లు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వెలుగు డిపార్ట్మెంట్ సిబ్బంది తో మాట్లాడుతూ గ్రామంలోని పొదుపు సంఘాల మహిళలందరికీ పొదుపు పట్ల అవగాహన కల్పించాలని అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని, రుణాలు తీసుకున్న వారి ద్వారా రికవరీ చేయాలని తెలిపారు .గ్రామంలో ఉన్న వివో లీడర్లు గ్రూపు సభ్యుల అందరికీ సమన్యాయం చేసి సమానంగా రుణాలు మంజూరు చేయించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. కొంతమంది సభ్యులు ప్రమేయం లేకుండా లీడర్లు లోన్లు తీసుకున్నారని నా దృష్టికి వచ్చిందని వారు సరైన సమయంలో బ్యాంకు రుణాలు కట్టకపోవడం వలన మిగతా సభ్యులు ఇబ్బంది పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విద్యుత్ శాఖ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలో దెబ్బతిన్న పోల్స్ ను గుర్తించి వాటి స్థానంలో నూతన పోల్స్ ని నిర్మించాలని కోరారు. గ్రామంలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉన్నందున పాత ట్రాన్స్ఫార్మర్లు తీసివేసి కెపాసిటీ ఎక్కువగా ఉన్న నూతన ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేయాలని సూచించారు. త్రాగునీరు పారిశుద్ధ్యం పాఠశాలల నిర్వహణ వైద్యం ఆరోగ్యం అంగన్వాడీల పనితీరు ఆశా కార్యకర్తల విధి విధానాలపై ఆయా శాఖలలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలో అన్ని శాఖల సిబ్బంది మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఒత్తిడి లేకుండా జీవిస్తేనే జీవితానికి సార్థకత



**- ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు**

అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రతి విద్యార్థి ఒత్తిడి లేని జీవితం జీవించాలి అని అప్పుడే వారి జీవితానికి సార్ధకత అని గిద్దలూరు ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని గంజి భద్రయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మూడు రోజులపాటు నిర్వహించిన యూత్ ఎంపవర్ సెమినార్స్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడారు. రవిశంకర్ గురూజీ,శిష్యులు నేర్పించిన విద్య వల్ల ఒత్తిడికి లోను కాకుండా ఉండే ప్రక్రియలు చిన్నపిల్లలు అయిన మీకు చాలా బాగా ఉపయోగపడి వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగ పడతాయన్నారు. చిన్న వయసులో సుదర్శన క్రియ చేయడం వల్ల మానసికంగా ప్రశాంతంగా ఒత్తిడిని అధిగమించి ఎల్లప్పుడూ ఆనందంలో ఉండే ప్రక్రియలు మీరు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి, పాలుగుళ్ళ పురుషోత్తం రెడ్డి, సాయికిరణ్, మనోహర్ రెడ్డి, బిందు, ప్రవీణ్, చెన్నారెడ్డి, బి యస్ నారాయణరెడ్డి, సంఘ సేవకులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసాపురం ఎంపీడీవో ఆత్మకు శాంతి చేకూరాలి



**- ఎంపీడీవో రాజుకుమార్**

అగ్నిన్యూస్, పెద్దారవీడు: మండల ఎంపీడీవో కార్యాలయంలో నరసాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండవ వెంకట రమణ ఆకస్మిక అదృశ్యం, మరణం (ఆత్మహత్య) పెద్దారవీడు మండల పరిషత్తు ఉద్యోగులను తీవ్రంగా కలిచివేసింది అని ఎంపీడీవో రాజుకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం గంటలకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ, కార్యాలయం సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి వెంకట రమణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఎంపీడీవో కుటుంబానికి పెద్దారవీడు మండల పరిషత్ తరుపున ప్రగాఢ సానుభూతిని రాజుకుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రభాకర శర్మ, ఈవో ఆర్. సతీష్ , జూనియర్ అసిస్టెంట్ శిరీష, టైపిస్ట్ రామకృష్ణ, ఏ పీ ఓ మంత్రు నాయక్, ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు సిబ్బంది, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక మానసిక వికాస అభివృద్ధి క్రీడలతోనే సాధ్యం



**- యం ఈ ఓ ఆంజనేయులు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలో శిక్షా సప్తాహ విద్యా వారోత్సవాలలో భాగంగా 3 వ రోజు క్రీడా దినోత్సవం అత్యంత ఉత్సాహంగా నిర్వహించినట్లు ఎం ఈ ఓ పి.ఆంజనేయులు తెలిపారు. వై పాలెం బాలికల పాఠశాలలో హెచ్‌ఎం రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలు , వ్యాయామం శారీరక దృఢత్వానికే గాక మానసిక పరిపక్వత , మానసికాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. పాఠశాల వయస్సులో ఆటలు ఆడే వారికి అనారోగ్యం దరి చేరదనీ , ఇమ్యూనిటీ శక్తి కూడా పెరుగుతుందన్నారు.క్రీడలు కేవలం పతకాల కోసమే కాకుండా , ఆరోగ్యాన్ని ¬ ఎంచుకోవటానికని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు.చిన్న వయసు నుంచే విద్యార్థులకు క్రీడలు అలవాటు చేయటం ద్వారా వారికి క్రమశిక్షణతో పాటు నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చెందించవచ్చున్నారు. హెచ్ యం రమాదేవి మాట్లాడుతూ మన పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారనీ క్రీడలకు కేటాయించిన సమయాలలో తప్పక విద్యార్థులందరూ ఆటలు ఆడుకోవాలన్నారు.క్రీడలలో భాగంగా యోగా , ధ్యానం మానసిక పరిపక్వతకు దోహదం చేస్తాయని ప్రతీ విద్యార్థి రోజులో కొంత సమయం క్రీడా ప్రాంగణంలో గడపాలని తెలిపారు.యం ఈ ఓ 2 మల్లూ నాయక్ యం పి పి ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో విద్యార్థులతో కలసి క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులకు క్రీడల యొక్క ఉపయోగాలు తెలియచేసి , ప్రతీ పాఠశాలలో కూడా చిన్న పిల్లలని పక్కన పెట్టకుండా రోజులో కొంత సమయం క్రీడలకోసం కేటాయించాలన్నారు.యం ఈ ఓ ల చేతులమీదుగా పాఠశాలలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో యం ఈ ఓ లతో పాటు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, చెన్నకేశవులు, వ్యాయామ ఉపాధ్యాయులు మాథ్యూస్, సత్యనారాయణఇతర ఉపాధ్యాయులు , సి ఆర్ యం టీ లు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు:కేంద్రీయ విద్యాలయ హైదరాబాద్ రిజినల్ పరిధిలో జరిగిన క్రీడల పోటిలలో కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14 కోకో బాలికల విభాగంలో 3వ స్థానం, అండర్ 17 కబడ్డీ బాలురు విభాగం ద్వితీయ స్థానం, అండర్ 17 కబడ్డీ బాలికల విభాగంలో తృతీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్గర్ అభినందించారు. ఆయనతో పాటు కళాశాల పిఈటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మహావీర్, సంజయ్, శైలేంద్ర మీనా, ఎలిశామ్మ, స్వాతి ప్రియాంక,వాగ్దేవి నారాయణ లు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# తుక్కు వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలి



## - సీఐ ఆవుల వెంకటేశ్వర్లు

అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణంలో తుక్కు వ్యాపార నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సిఐ ఆవుల వెంకటేశ్వర్లు వారికి తగు సూచనలు చేశారు. మోటార్లు గానీ, మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్లు గాని, అదేవిధంగా కొంత మంది దొంగలు పొలాల్లో రైతులు వాడే ట్రాన్స్ఫార్మర్ లు పగలగొట్టి, వాటి ద్వారా వచ్చిన రాగి తీగను తీసుకొని వచ్చి అమ్ముతుంటారనీ, అలాంటి వైర్లని కొనరాదని, సంబంధిత వ్యక్తుల యొక్క సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అలాంటి వ్యక్తుల వద్ద నుండి కొనినట్లు తెలిసిన యెడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ ఆవులు వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# ప్రజలు ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి




అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రజలు ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తోట చందన తెలిపారు. బుధవారం మండలంలోని జమ్మనపల్లిలో ఆధార్ క్యాంపును సందర్శించారు. జమ్మనపల్లిలోని ఎస్టీలు, పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు చందన తెలియజేశారు. 26 మంది సభ్యులు బయోమెట్రిక్ అప్డేషన్, కొత్త ఎన్రోల్మెంట్, ఆధార్-మొబైల్ లింక్ సేవలతో సహా వివిధ ఆధార్ సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎస్టీ ఆవాసాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని ఈ శిబిరం ఎంపీయుపీ స్కూల్లో నిర్వహిస్తున్నందున చాలా మంది పాఠశాల పిల్లలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. అలాగే గజ్జలకొండలో నిర్వహించిన ఆధార్ క్యాంప్కు 38 మంది సేవలను వినియోగించుకోగా మంచి స్పందన లభించిందని, నేడు గజ్జలకొండ సచివాలయంలో ఆధార్ క్యాంపు కొనసాగుతుందని రెండవ ఆధార్ క్యాంపు నికరంపల్లి సచివాలయంలో నిర్వహిస్తారని తెలిపారు.







## ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరం



అగ్ని న్యూస్, కంభం: కంభం లోని స్థానిక బోర్డు స్కూల్ భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు గురువారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును మండల విద్యాశాఖ అధికారిణి కె.శర్వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పని ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరమని, శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వైద్యుల సలహాలను పాటించాలని అన్నారు. తల్లిదండ్రుల అవిద్య, అవగాహన లోపమే వారి స్థితికి కారణమని, చిన్న వయసులో పెళ్ళిళ్ళు అనారోగ్య హేతువని తల్లిదండ్రులను హెచ్చరించారు. సమాజం బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలనీ తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడవచ్చని అన్నారు. అనంతరం బోర్డు స్కూల్లోని వసతులను,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. కార్యక్రమంలో సిఆర్పి. మురళీమోహన్, ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల.వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపిస్ట్ సంధ్య, ఐఈఆర్టీలు అరుణ్ కుమార్,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



# దొంగల భయంతో గిద్దలూరు గజగజ...?

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని వరుస దొంగతనాలు జరగడం వెనుక పోలీసు వారు నైట్ డ్యూటీ చేస్తున్నారా లేదా అంటున్నా పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.గత మూడు రోజుల క్రిందట కొంగలవీడు రోడ్డులోని ఆర్మీ జవాన్ ఇంట్లో, మంగళ వారం రాత్రి వైయస్సార్ సెంటర్లోని ఒక బేకరీలో, ఒక కిరాణా కొట్టులో దొంగతనాలు జరిగినా పోలీసు వారు దొంగలను పట్టుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.మండలంలో పలుచోట్ల దొంగతనాలు జరుగుతున్నా ఒక దొంగను కూడా పట్టుకోలేని స్థితిలో గిద్దలూరు పోలీస్ అధికారులు ఉన్నారని పట్టణ ప్రజలు భయ భ్రాంతులు చెందుతున్నారు.

## గిద్దలూరులో సీసీ కెమెరాలు పనిచేయవా...?

గతంలో పోలీసు వారు గిద్దలూరు పట్టణంలోని మెయిన్ సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.అయినప్పటికీ ఆ సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అనే విషయం పోలీస్ శాఖ వారికే తెలియాలి..? ఇప్పటికైనా పోలీసు వారు పట్టణంలో నిఘా ఏర్పాటు చేసి దొంగతనాల బారి నుండి తమను కాపాడాలని గిద్దలూరు మండల ప్రజలు కోరుతున్నారు.



# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని ఎదురాల్లపాడు గ్రామంలో బుధవారం మండల ఎస్సై మాధవరావు గ్రామ ప్రజలను ఉద్దేశించి సైబర్ నేరాలు, హెల్మెట్ గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చి ప్రజలను నేరాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియజేశారు. కావున ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మున్సిపల్ పాఠశాలలను తనిఖీ చేసిన కమిషనర్



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ పరిధిలోని ఎస్సీబీసీ కాలనీలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కమిషనర్ కిరణ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని సిలబస్ ఎంతవరకు పూర్తయిందని, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి ఈ సంవత్సరం ఎంత మంది విద్యార్థులు నూతనంగా చేరారు మొదలైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకునే విధంగా నైతిక విలువలు పెంపొందించేలా విద్యార్థులకు బోధన చేయాలని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మోహన్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధార్ క్యాంపు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం:ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని 23, 24 తేదీలలో సచివాలయం 5లో ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపును బుధవారం కమిషనర్ కిరణ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 23న నమోదైన 34 సర్వీసులు, 24న నమోదైన 39 సర్వీసులను పరిశీలించారు. అదేవిధంగా ఈనెల 25, 26 తేదీలలో 18 వ సచివాలయం, 27న పూల సుబ్బయ్య కాలనీలోని ఎంపీ యూపీ స్కూల్ నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడునని ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆర్ మోహన్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులకు షాక్ కొడుతున్న కార్యాలయం



అగ్ని న్యూస్, కంభం: కంభం లోని ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ కార్యాలయం అధికారులను ఆందోళనకు గురిచేస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు భవనం గోడలు మొత్తం నీటి చెమ్మతో  నిండిపోయాయి. దీంతో కార్యాలయంలో స్విచ్ బోర్డును తాకితే  కరెంట్ షాక్ కు గురవుతున్నామని అధికారులు బుధవారం  తెలిపారు. స్థానిక ఎలక్ట్రిషియన్ వచ్చి పరీక్షించినా ఫలితం లేకుండా పోయింది. శిథిలవ్యవస్థకు చేరుకున్న కార్యాలయాన్ని మార్చాలని అధికారులు కోరుతున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)